
సిద్ధేశ్వరాలయంలో పూజలు చేస్తున్న బాలబ్రహ్మానందసరస్వతి స్వామి

## ఆలయాల్లో పీఠాధిపతి పూజలు

బచ్చన్నపేట/లింగాలఘనపురం/చిల్పూరు, అక్టోబర్ 23 : బచ్చన్నపేట మండలంలోని కొడవటూరు సిద్ధేశ్వరస్వామి ఆలయాన్ని బుధవారం నైమిశారణ్య హిందూ ధార్మిక సేవా సమితి పీఠాధిపతి బాల బ్రహ్మానంద సరస్వతి స్వామిజీ సందర్శించారు. స్వామివారికి పూజలు చేసిన అనంతరం శివలీలామృతంపై ప్రవచనాలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన పూజారి ఓంనమఃశివాయ అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో చిందం వంశీ, సిబ్బంది భానుప్రకాశ్‌రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, అర్చకులు సదాశివుడు, మహాశివుడు పాల్గొన్నారు. అనంతరం లింగాలఘనపురం మండలం నవాబుపేటలోని శ్రీకోదండరామస్వామి ఆలయాన్ని స్వామిజీ దర్శించుకున్నారు. శ్రీరాముడి గొప్పతనాన్ని వివరిస్తూ ప్రవచనాలు చేశారు. అనంతరం ఆలయ సిబ్బంది స్వామీజీని సత్కరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు లక్ష్మీనరసింహాచార్యులు, రాపర్తి కృష్ణమూరి, ఈవో వంశీ, సిబ్బంది రాజేందర్‌రెడ్డి, ఎల్లా గౌడ్, రమేశ్, రవితేజ, అశోక్, వసంత తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా చిల్పూరు మండల కేంద్రంలోని బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని బాల బ్రహ్మానంద సరస్వతి స్వామిజీ బుధవారం దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎస్ మోహన్‌బాబు, జూనియర్ అసిస్టెంట్ మోహన్, ఆలయ ప్రధాన అర్చకుడు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు పాల్గొన్నారు.

## మహిళా భద్రత చట్టాన్ని అమలు చేయాలి

దేవరుప్పుల, అక్టోబర్ 23: దేశంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టేందుకు మహిళాభద్రత చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా బాలికల కన్వీనర్ దాసగాని సుమ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో మహిళలపై లైంగిక దాడులు కొనసాగుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అరికట్టలేకపోతున్నాయని విమర్శించారు. మహిళల రక్షణకు చట్టాలు తెస్తున్నా అవి అమలుకు నోచుకోవడం లేదన్నారు. దాడులను అరికట్టేలా పాలకులు చర్యలు తీసుకోవాలని, ఈ సంఘటనల్లో నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటే పునరావృతం అవుతాయన్నారు. నాయకులు కీర్తన, మానస, ధన్వంతి, చందన , కావ్య పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మినహా హాజరుకాని ఇతర పార్టీల నేతలు

మాట్లాడుతున్న ఎన్నికల అధికారి డీఎస్ వెంకన్న

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 23 : ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు హక్కు నమోదుపై బుధవారం స్థానిక ఆర్డీవో ఆఫీసులో వివిధ రాజకీయ పార్టీలతో ఏర్పాటు చేసిన సమావేశానికి బీఆర్ఎస్ నాయకులు తప్ప ఇతరులు హాజరుకాలేదు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్, బీఆర్ఎస్వీ నియోజకవర్గ ఇన్‌చార్జి లకావత్ చిరంజీవి హాజరుకాగా, వీరికి ఎమ్మెల్సీ ఓటు నమోదు చేయించడంపై ఆర్డీవో డీఎస్ వెంకన్న పలు సూచనలు చేశారు. అర్హులైన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ డీ వెంకటేశ్వర్లు, ఎన్నికల డీటీ సదానందం, సీనియర్ అసిస్టెంట్ వినీత్, ఆర్డీవో సీసీ ఉపేందర్ పాల్గొన్నారు.

## కాంటిజెంట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడిగా హరిప్రసాద్

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 23 : తెలంగాణ రాష్ట్రంలోని పీహెచ్సీ, యూపీహెచ్సీలో పని చేస్తున్న కాంటిజెంట్ వర్కర్స్ యూనియన్‌కు రాష్ట్ర అధ్యక్షుడిగా కొలనుపాక హరిప్రసాద్ మరోసారి ఎన్నికయ్యారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హైదరాబాద్‌లో హెచ్-1 యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు సాయిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజశేఖర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్ సమక్షంలో జరిగిన కాంటిజెంట్ వర్కర్స్ యూనియన్ ఎన్నికల్లో తనను అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు హరిప్రసాద్ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043, 9866584455.
NTW-326503

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

## వార్డెన్ రెగ్యులర్‌గా రాక విద్యార్థుల పాట్లు

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 23 : సంక్షేమ హాస్టల్‌కు వార్డెన్ వారం రోజులుగా రాకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న దుస్థితి డివిజన్ కేంద్రంలోని ఎస్సీ పోస్ట్ మెట్రిక్ బాలుర వసతి గృహంలో నెలకొంది. వార్డెన్ మహేందర్ వారం రోజులుగా వసతి గృహానికి రావడం లేదని పలువురు విద్యార్థులు తెలిపారు. వర్కర్లకు స్టోర్ రూం తాళం చేతులు ఇచ్చి వెళ్లారని, ఇందులో పూర్తి స్థాయిలో ఫ్యాన్లు లేక, మరుగుదొడ్లు శుభ్రం చేసే వారు లేక విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారు. తాగు నీరు లేకపోవడంతో తామే బయట నుంచి తెచ్చుకుంటున్నామని వివరించారు. దీనిపై వార్డెన్‌తో మాట్లాడగా ఖిలాషాపూర్‌లోని జనరల్ వసతి గృహం చూస్తున్నానని, తరుచూ సమావేశాలకు వెళ్లాల్సి వస్తున్నదని వివరించారు. హాస్టల్‌లో ఏ అవసరాలున్నా వర్కర్లను అడగాలని చెబుతున్నట్లు విద్యార్థులు తెలిపారు.

VAAGDEVI COLLEGES
VAAGDEVI
COLLEGE OF ENGINEERING
Autonomous, Accredited by NAAC with Grade "A"
Approved by AICTE, New Delhi & Affliated to JNTUH, Hyderabad
Khammam Road, Bollikunta, Warangal. (Telangana State)
M.TECH SPOT ADMISSION NOTIFICATION
SPECIALIZATIONS : STRUCTURAL ENGINEERING, THERMAL ENGINEERING, VLSI SYSTEM DESIGN, POWER ELECTRONICS, POWER SYSTEMS CONTROL AND AUTOMATION, CSE + AI, CYBER SECURITY
Applications are invited from the candidates, those who are not taken admission anywhere and qualified/not qualified in **TG PGECET-2024** for the left over seats for the Adademic Year 2024-25 on **30th October 2024** at **11:30 am** at our College campus.
Eligible candidates should attend with all original certificates and prescribed fee. The seats of those students, who have taken admission and not reported will stand cancelled. Such seats will be filled in the institutional Spot Admissions. Admissions will be made as per the guidelines given by the Convener, **TGPGECET-2024.**
Date: 24-10-2024 Sd/- **Secretary & Correspondent**
Contact No. 8886536969 www.vaagdevi.edu.in

# టెన్త్‌లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

**కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా**

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, అక్టోబర్ 23 : పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో విద్యాశాఖ పనితీరుపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలల్లో చదివే పదో తరగతి విద్యార్థులంతా వంద శాతం ఉత్తీర్ణత సాధించడానికి 'విజయోస్తు' కార్యక్రమం రూపొందించినట్లు తెలిపారు. నవంబర్ 1వ తేదీ నుంచి పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి డిసెంబర్ నెలాఖరు వరకు సిలబస్ పూర్తి చేయాలని ఆదేశించారు. అభ్యసన పుస్తకాల్లోని ప్రశ్నలపై ప్రతి శనివారం స్లిప్ టెస్ట్‌లు పెట్టాలన్నారు. అదేవిధంగా గత ఐదేళ్ల క్రితానికి సంబంధించిన పబ్లిక్ ఎగ్జామ్స్ ప్రశ్న పత్రాలపై విద్యార్థులకు ఫిబ్రవరి వరకు టెస్ట్‌లు నిర్వహించాలని షేక్‌రిజ్వాన్‌బాషా సూచించారు. డిసెంబర్ 10నుంచి మోటివేషన్ తరగతులు జరగాలన్నారు. అనారోగ్య సమస్యలతో గైర్హాజరయ్యే విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేకంగా మాట్లాడి విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యేలా చూడాలన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధకనబర్చడానికి సంబంధిత పాఠశాల ఉపాధ్యాయులకు బాధ్యతలు అప్పగించాలని కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా అధికారులను కోరారు. విద్యార్థులు ఏ సబ్జెక్టులో వీక్‌గా ఉన్నారు, రెగ్యులర్‌గా పాఠశాలకు వస్తున్నారా? లేదా? అనే విషయాలపై మానిటరింగ్ చేయాలని ఆదేశించారు. విద్యార్థులు పరీక్షలు కరెక్ట్‌గా రాసినా చేతిరాత సరిగా లేకపోవడంతో మార్కులు తగ్గుతున్నాయని, దీనిపై దృష్టిపెట్టాలని సూచించారు. విద్యార్థులకు చదువుతోపాటు నాణ్యమైన పౌష్టికాహారం అందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. 'జాతీయ సాధన సర్వే' (ఎన్ఏఎస్) పేరిట డిసెంబర్ 4న దేశవ్యాప్తంగా 3,6,9వ తరగతి చదివే విద్యార్థులకు పరీక్ష నిర్వహించాలన్నారు. జిల్లాలోని విద్యార్థులు ఈ పరీక్షలో మంచి ప్రతిభకనబర్చే విధంగా ప్రత్యేక ప్రణాళికతో ఉపాధ్యాయులు ముందుకెళ్లాలన్నారు. ఇప్పటి వరకు జిల్లా స్థాయిలో మూడు ప్రాక్టీస్ పరీక్షలు జరిగాయని, నవంబర్ 8, 21 తేదీల్లో మరో రెండు పరీక్షలు నిర్వహించాలని ఆయన కోరారు. ఈ పరీక్షలో 80శాతం విద్యార్థులు వారి తరగతికి సంబంధించిన సామర్థ్యాలు సాధించేలా తరగతి గదిలో ఉపాధ్యాయులు బోధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో కే రాము, అసిస్టెంట్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ కే రవికుమార్, జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగం సెక్రటరీ చంద్రభాను, ప్లానింగ్ కోఆర్డినేటర్ రాజు, క్వాలిటీ కోఆర్డినేటర్ శ్రీనివాస్, బాలికా విద్యా కోఆర్డినేటర్ గౌసియా, డీసీఈబీ అసిస్టెంట్ సెక్రెటరీ రామరాజు పాల్గొన్నారు.

## భూగర్భ జలాలపై గ్రామాల్లో కేంద్ర బృందం పరిశీలన

గంగాపూర్‌లో భూగర్భజలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

బచ్చన్నపేట, అక్టోబర్ 23 : మండలంలోని గంగాపూర్, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో బుధవారం కేంద్ర జల్ శక్తి మంత్రిత్వశాఖ, కేంద్ర భూగర్భజలబోర్డు అధికారులు పర్యటించారు. కేంద్ర మంత్రిత్వశాఖ అదనపు కార్యదర్శి శుభోత్‌యాదవ్, భూగర్భ జలబోర్డు ప్రాంతీయ డైరెక్టర్ కృష్ణమూర్తి, జనగామ డీఆర్డీవో వసంత భూగర్భ జలాలపై అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా శుభోత్‌యాదవ్ మాట్లాడుతూ గంగాపూర్, నాగిరెడ్డిపల్లి, పడమటికేశ్వాపూర్‌లో 2019-20లో కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ నుంచి రూ.2.50 కోట్లు మంజూరు చేయించామన్నారు. వీటితో ఆరు చెక్ డ్యాములు, ఒకటి భూగర్భ చెక్ డ్యాము, ఎనిమిది ఫిజో మీటరు బోరుబావులు, 18బోర్‌వెల్ రీచార్జీ బావులు వేయించామన్నారు. ఫలితంగా మూడు గ్రామాల్లో భూగర్భజలాలు పెరిగాయని ఆయన వివరించారు. దీంతో సాగు విస్తీర్ణం పెరిగిందని సంతృప్తి వ్యక్తం చేశారు. డీఆర్డీవో వసంత మాట్లాడుతూ ఇలాంటి ప్రాజెక్టులు జనగామ జిల్లాకు మరికొన్ని మంజూరు చేయాలని కోరారు. దీనిపై కేంద్ర బృందం స్పందిస్తూ ప్రతిపాదనలు పంపిస్తే తక్షణమే నిధులు మంజూరు చేయిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో మల్లికార్జున్, ఏపీవో కృష్ణ, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, క్లస్టర్ టీఏ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

దేవరుప్పుల, అక్టోబర్ 23: మండలంలోని ధర్మాపురంలో బీఆర్ఎస్ కార్యకర్తలు పోతుగంటి యాదగిరి, ఉప్పలయ్య తల్లి సోమనర్సమ్మ(65) అనార్యోగంతో బుధవారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మండల నాయకులు పల్లా సుందరరారెడ్డి, తీగల దయాకర్, బస్వ మల్లేశ్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారివెంట మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ అనంతోజు కృష్ణమూర్తి, గ్రామ మాజీ అధ్యక్షుడు మోర్‌సింగ్, సోమ్లానాయక్ ఉన్నారు.

నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## ప్రొటోకాల్ ఉల్లంఘిస్తున్న కొమ్మూరి

బచ్చన్నపేట, అక్టోబర్ 23 : అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెందిన కాంగ్రెస్ నేత కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ప్రొటోకాల్‌ను ఉల్లంఘిస్తూ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత, పీఏసీఎస్ డైరెక్టర్ వేముల లక్ష్మణ్‌గౌడ్ విమర్శించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ఎన్నికల్లో జనగామ నియోజకవర్గ ప్రజలు కొమ్మూరిని తిరస్కరించారని అన్నారు. నాలుగు పార్టీలు మారిన వ్యక్తికి కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావును విమర్శించే అర్హత లేదన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దయతో నాడు ఎమ్మెల్యేగా గెలుపొందిన ప్రతాప్‌రెడ్డి మహానేత కేసీఆర్‌ను విమర్శించడం సరికాదన్నారు.

## గ్రూపు రాజకీయాలు చేయొద్దు.. ప్రజల్లో ఉండండి

**కాంగ్రెస్ శ్రేణులకు ఎమ్మెల్యే కడియం హితబోధ**

లింగాలఘనపురం, అక్టోబర్ 23 : 'గ్రూపు రాజకీయాలు చేయొద్దు.. ప్రజల్లో అభిమానం సంపాదించండి..' అని కాంగ్రెస్ నాయకులకు స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హితవు పలికారు. మండల నాయకుడు పోరెడ్డి మల్లారెడ్డి నేతృత్వంలో మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు మంగళవారం రాత్రి హైదరాబాద్‌కు వెళ్లి కడియం శ్రీహరిని కలిశారు. ఇందిరమ్మ కమిటీల్లో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారికే ప్రాధాన్యమిస్తున్నారని వారు కడియం దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన శ్రీహరి డీలిమిటేషన్‌లో ఈ మండలం వేరే నియోజకవర్గానికి వెళ్లనుందని, అటు ప్రధాని మోదీ 2027లోనే మధ్యంతర ఎన్నికలు తీసుకొచ్చేలా ఉన్నారని వ్యాఖ్యానించారు. ఇలాంటి పరిస్థితుల్లో గ్రూపు రాజకీయాలేంటని క్యాడర్‌ను కడియం మందలించారని తెలిసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల అభిమానం ఉన్నవారికే ఎంపీటీసీ, సర్పంచ్, జడ్పీటీసీ స్థానాలకు టికెట్ ఇస్తామన్నారు. ఎవరో చెబితే, పైరవీలతో వచ్చే వారికి టికెట్ ఇచ్చే ప్రశ్నేలేదని శ్రీహరి హెచ్చరించారు. కాంగ్రెస్‌లో తాజా పరిణామాలు ఆ పార్టీలో గ్రూపు తగాదాలను బహిర్గతం చేస్తున్నాయని పలువురు తెలిపారు.

## పటాకుల విక్రయదారులు అనుమతి పొందాలి : డీసీపీ

సమావేశంలో మాట్లాడుతున్న రాజమహేంద్ర నాయక్

జనగామ చౌరస్తా, అక్టోబర్ 23 : దీపావళి పండుగను పురస్కరించుకొని జిల్లాలోని పటాకుల విక్రయదారులు తప్పనిసరిగా పోలీసు అధికారుల అనుమతి తీసుకోవాలని వెస్ట్‌జోన్ డీసీపీ రాజ మహేంద్రనాయక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీసు కార్యాలయంలో పటాకుల దుకాణదారులు, రిటైల్ షాప్ యజమానులు, గోదాము ఓనర్లతో పాటు జనగామ, స్టేషన్ ఘన్‌పూర్ ఏసీపీలు పార్థసారథి, బీమ్ శర్మ, అగ్నిమాపకశాఖ అధికారి శ్రీరాములుతో కలిసి డీసీపీ రాజ మహేంద్రనాయక్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తాత్కాలిక పటాకుల విక్రయాల కోసం ఆసక్తిగల వ్యక్తులు లేదా సంస్థలు తమ దరఖాస్తు ఫారానికి తప్పనిసరిగా అగ్నిమాపకశాఖ అధికారులు జారీ చేసిన 'నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్' (ఎన్‌వోసి) జతపర్చాలని తెలిపారు. ప్రైవేట్ స్థలాల్లో ఏర్పాటు చేస్తున్నట్లయితే ఆ స్థల యజమాని అనుమతి, ప్రభుత్వ స్థలాల్లో అయితే సంబంధిత అధికారుల అనుమతి పత్రంతోపాటు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా-అదాలత్ బ్రాంచ్‌లో రూ.800 ప్రభుత్వ ఖజానాలో జమ చేసిన బ్యాంకు చాలన్‌ను జత చేయాలని పేర్కొన్నారు. నేటి నుంచి 26వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనుమతులు లేకుండా పటాకులు విక్రయించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని రాజమహేంద్రనాయక్ హెచ్చరించారు. సీఐలు దామోదర్‌రెడ్డి, వేణు, శ్రీనివాస్‌రెడ్డి, అబ్బయ్య, ఎస్సై రాజేశ్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటుహక్కు నమోదుకు స్పందన కరువు

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 23 : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు హక్కు నమోదుకు ఓటరు నమోదు కేంద్రం ఏర్పాటు చేసి నెల రోజులవుతున్నా ఒక్కరు కూడా ఓటు నమోదు చేసుకోకపోవడం చర్చనీయాంశమైంది. స్థానికంగా ఆర్డీవో, తహసీల్దార్, ఎంపీడీవో, ఎంఈవో కార్యాలయాల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు నమోదు కేంద్రాలను నెల రోజుల క్రితం ఏర్పాటు చేశారు. డివిజన్ పరిధిలో 450మంది ఓటు నమోదు చేసుకోవాల్సి ఉంది. ఇప్పటి వరకు స్టేషన్‌ఘన్‌పూర్, చిల్పూరు, జఫర్‌గఢ్, పాలకుర్తి, కొడకండ్ల మండలాల్లో మొత్తం 34మంది ఉపాధ్యాయులు మాత్రమే ఆన్‌లైన్ ద్వారా ఓటు నమోదు చేసుకున్నట్లు ఆర్డీవో డీఎస్ వెంకన్న తెలిపారు. ఓటు నమోదుకు మరో 14రోజుల్లో గడువు ముగుస్తున్నందున అర్హులైన ఉపాధ్యాయులు ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని కోరారు.

## శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం : ఎస్సై

ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన పవన్‌కుమార్

పాలకుర్తి, అక్టోబర్ 23: శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా విధులు నిర్వర్తిస్తానని, ఇందుకు మండల ప్రజలు సహకరించాలని ఎస్సై దూలం పవన్‌కుమార్ అన్నారు. పాలకుర్తి ఎస్సైగా బుధవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు, గుట్కా, గుడుంబా, మట్కా, రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపుతామన్నారు. పిల్లలకు వాహనాలు ఇస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రౌడీషీటర్లు పద్ధతి మార్చుకోవాలన్నారు.

## హైటెక్ యుగంలో మూఢ నమ్మకాలను వీడాలి : సీఐ

పోలీస్ కళాజాతాలో మాట్లాడుతున్న సీఐ వేణు

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 23 : హైటెక్ యుగంలోనూ మూఢ నమ్మకాలను నమ్మితే వివిధ రకాలుగా నష్టపోవాల్సి వస్తుందని సీఐ జీ వేణు అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని తిరుమలనాథ కాలనీలో మూఢనమ్మకాలు, మంత్రాల నివారణపై కళాజాత నిర్వహించారు. ప్రముఖ వైద్యుడు కల్నల్ మాచర్ల భిక్షపతి, మెజీషియన్ చంద్రయ్య, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాస్‌రావు, జిల్లా అధ్యక్షుడు బానోత్ రవీందర్ మాట్లాడారు. ఈ నెల 19న తిరుమలనాథ కాలనీలోని ఓ ఇంట్లో క్షుద్ర పూజలు నిర్వహిస్తున్నారని, అందుకే నెలలో ఎనిమిది మంది చనిపోయారని కాలనీవాసులు ఆవేదన చెందిన విషయమై 'నమస్తే తెలంగాణ' కథనం ప్రచురించగా, దీనిపై స్పందించిన సీఐ వేణు పోలీస్ కళాజాతా నిర్వహించారు. ఆధునిక యుగంలో సైన్స్ ఎంతో అభివృద్ధి చెందిందని ఆయన పేర్కొన్నారు. కంప్యూటర్ యుగంలో గ్రహాల వద్దకు రాకెట్లను పంపుతున్నామని, ఇలాంటి స్థితిలో ఇంకా మంత్రాలున్నాయని నమ్మడం సరికాదన్నారు. యువత గంజాయి, గుట్కా, గుడుంబాకు అలవాటు పడొద్దని, దీనిపై తల్లిదండ్రులు పర్యవేక్షించాలని ఆయన సూచించారు.

## రైతు సంక్షేమమే సర్కారు ధ్యేయం

**చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నల్లనాగుల శ్వేత**

బచ్చన్నపేటలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నల్లనాగుల శ్వేత

జనగామలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్

బచ్చన్నపేట, అక్టోబర్ 23 : రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నల్లనాగుల శ్వేతావెంకటాచారి, డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మార్కెట్ గోదాము వద్ద ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏపీఎం నాగేశ్వర్‌రావుతో కలిసి వారు ప్రారంభించారు. నల్లనాగుల శ్వేత, కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాసంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందన్నారు. మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యం, తెల్లరేషన్‌కార్డు ఉన్నవారికి 200 యూనిట్ల లోపు ఉచిత్ విద్యుత్ వంటి పథకాలు అమలు చేస్తున్నదన్నారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా నేరుగా కేంద్రాలకే ధాన్యం తీసుకొచ్చి గిట్టుబాటు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎం వినీత, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, సీసీలు విజయలక్ష్మి, నాయకులు జంగిటి విద్యానాథ్, పిన్నింటి కావ్యశ్రీరెడ్డి, రమేశ్, ఎల్లయ్య, మహాత్మా చారి, బాలకిషన్‌గౌడ్, శ్రీనివాస్, మసూద్, మల్లారెడ్డి, భాస్కర్, రాజయ్య, బాలరాజు, కృష్ణ, మట్టి బాలరాజు, బాలమణి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. మరోవైపు అలీంపూర్, పోచన్నపేట, బసిరెడ్డిపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను చేర్యాల మార్కెట్ చైర్మన్ నల్లనాగుల ప్రారంభించారు. కార్యక్రమాల్లో నాయకులు బాల్‌రెడ్డి, నర్సింహులు, మసూద్, పాపాయ్య, కిష్టయ్య, సీసీ తిరుమల, సత్యనారాయణ, కేంద్రం నిర్వాహకులు శ్రీధర్‌రెడ్డి, స్వరూప, రాధిక, ప్రేమలత, లలిత, కనుకయ్య, ఏవో విద్యాకర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, శ్రీనివాస్, కరుణాకర్‌రెడ్డి, భారతమ్మ, కవిత, స్వాతి, ఎల్లమ్మ, పరమేశ్, భాగ్యలక్ష్మి, కల్పన, భూలక్ష్మి, మాధవి, లలిత, దేవరకొండ లత, కొయ్యడ భవాని, రజిత, సమ్మక్క, దేవి, సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

### జనగామలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

జనగామ, అక్టోబర్ 23 (నమస్తే తెలంగాణ) : జనగామ వ్యవసాయ మార్కెట్‌లోని పత్తి యార్డులో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలోనే రైతులు ధాన్యాన్ని విక్రయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కొల్లూరు నర్సింహులు, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి నరేంద్ర, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామారావు నాయక్, ప్రత్యేక శ్రేణి కార్యదర్శి ఎస్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వారం రోజుల్లో పంట రుణాలపై స్పష్టత

**సొసైటీ సీఈవో మహ్మద్ మగ్దుం అలీ**

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 23 : సొసైటీ ద్వారా పంట రుణాలు తీసుకోవాలనుకునే రైతులు మరో వారం రోజులు ఆగాలని సొసైటీ సీఈవో మహ్మద్ మగ్దుం అలీ అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్, చిల్పూరు మండలాలకు చెందిన రైతులు పంట రుణాల కోసం వారం రోజులుగా సొసైటీతోపాటు డీసీసీ బ్యాంకు చుట్టూ తిరుగుతున్న విషయమై బుధవారం సొసైటీ సీఈవో మహ్మద్ మగ్దుం అలీ వివర